AP 4PG 10 10 2025 FRIDAY qxp_Layout 1 10-10-2025 06:23 AM Page 2

బోయరెడ్డిపల్లి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

యాడికి, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి గ్రామస్తులు పెన్షన్లు, త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు మొదలైనవి ఉన్నాయని తెలుపగా త్వరలోనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, సీఐ ఈరన్న, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, చింతా నాగేశ్వర, మరియు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

తల్లి ప్రేమమ్మ జ్ఞాపకార్థం అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తన తల్లి ప్రేమమ్మ ఆరవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలోని పెద్దలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది మా అగాపే ఆశ్రమానికి వచ్చి పుట్టినరోజు, వర్ధంతి మరియు పలు సందర్భాలలో భోజనాలు ఏర్పాటు చేస్తూ ఉన్నారని, అయితే మా తల్లి ప్రేమమ్మ 6వ వర్ధంతి జ్ఞాపకార్థమై నేను కూడా మా ఆశ్రమంలో ప్రేమ విందు ఏర్పాటు చేయాలని అనిపించి, భోజనాలు సిద్ధపరిచి మా కుటుంబమంతా కలిసి అన్నదానం చేసామని తెలిపారు. ఇందు నిమిత్తమై ఆశ్రమంలో వారు సంతోషించి కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మత్తులు జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

యాడికి, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో మరమ్మత్తులు జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరమ్మత్తు పనులను వేగవంతంగా ఈనెల 28 లోగా పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచిస్తూ, పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని పునఃప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, దడియాల ఆది, మాయకుంట్ల నారాయణస్వామి, సుభాన్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

యాడికిలో ఒకే రోజు ఐదు ఇళ్లల్లో చోరీ

యాడికి, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో బుధవారం రాత్రి 5 ఇళ్లలో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. మండల కేంద్రంలోని సంత మార్కెట్, శాంతినగర్ కాలనీల్లో ఇంటికి తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేశారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

మొదలైన పంట కోత ప్రయోగాలు

అనంతపురం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

ఖరీఫ్ పంట కోత ప్రయోగాలు మొదలయ్యాయి. సాగు చేసిన పంటల్లో దిగుబడులు అంచనా వేయడానికి ప్రణాళిక, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు చేపట్టారు. కొన్ని పంటలకు దిగుబడుల ఆధారంగా ఫసల్‌బీమా పరిహారం అందిస్తున్న నేపథ్యంలో ఈ ప్రయోగాలకు ప్రాధాన్యత నెలకొంది. మొత్తంగా 1,122 సీసీఈలు నిర్వహిస్తుండగా ఇందులో గ్రామం యూనిట్‌గా కందికి ఫసల్‌బీమా వర్తింపజేస్తూ అత్యధికంగా 846 ప్రయోగాలు చేపట్టనున్నారు. అలాగే వరిలో 96, జొన్నలో 36, మొక్క జొన్నలో 72, ఆముదంలో 36, ఎండుమిరపలో 36 పంట కోత ప్రయోగాలు చేపట్టనున్నారు. ఇవి కాకుండా వాతావరణ బీమా వర్తింపజేసిన వేరుశనగ, పత్తితో పాటు సజ్జ, కొర్ర పంటల్లోనూ కొన్ని ప్రయోగాలు చేపట్టి దిగుబడులను అంచనా వేయనున్నారు. అటు శ్రీసత్యసాయి జిల్లాలోనూ అత్యధికంగా కందిలో 720 పంట కోత ప్రయోగాలు, మొక్కజొన్నలో 84, వరిలో 36, రాగిలో 26, ఆముదంలో 26 పంట కోత ప్రయోగాలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో బుధవారం అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో రైతు అంకె బాలపెద్దన్న సాగు చేసిన వేరుశనగ పంటలో దిగుబడులు అంచనా వేసేందుకు ప్రయోగం నిర్వహించారు. 5 ఇంటు 5 అడుగుల చుట్టు కొలతల ప్లాట్ నుంచి 2.700 కిలోల దిగుబడి వచ్చినట్లు ఏఓ వెంకటకుమార్, ఏఈఓ మురళీకృష్ణ తెలిపారు.

అన్యాక్రాంతమైన ప్రభుత్వ చెరువును పేదలకు పంచుతాం

- పెత్తందారుల కబ్జాకు గురైన చెరువును
- గూడు లేని నిరుపేదల కోసం చెరువు భూమిని పంచడమే లక్ష్యం
- పేదల కోసం ఎందాకైనా పోరాడుతాం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ
- అఖిల భారత రైతు కూలీ సంఘం



కూడేరు, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి సర్వే నంబర్ 93 విస్తీర్ణం 134 ఎకరాల 67 సెంట్లు చెరువు భూమిపై కన్నేసిన భూమి కొంతమంది బడా భూస్వాములు, కబ్జాదారులు, కోటేశ్వరుల రెవెన్యూ అధికారుల తో కుమ్మక్కై ప్రభుత్వ చెరువు భూమి కి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించు కొని చెరువు భూమిని కొట్టేసి వెంచర్లు వేసుకొని ప్రజల నెత్తిన పుచ్చు టోపీని పెట్టి అక్రమంగా సొమ్ము చేసుకోవాలని చూస్తున్న అక్రమా-ర్కుల ఆటలు, ఇక సాగవుని అన్యాక్రాంతమైన చెరువు భూమిని పెత్తందారుల చేతి నుండి గూడు లేని నిరుపేదల కోసం అక్రమార్కుల, రియాక్టర్ల నుండి సిపిఐ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం తరపున చెరువు భూమిని బీదలకు పంచడమే లక్ష్యమని జిల్లా కోశాధికారి రాయుడు అన్నారు. ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు చూసాం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పేదల కోసం ఇంటి స్థలాలను కేటాయిస్తామని పైకి చెబుతూ ఉన్న లోలోపను మాత్రం ఉన్నతమైన వర్గాల వారికే ఇల్లు ఉన్న వారికే ప్రభుత్వ ఇంటి స్థలాలు కేటాయించడం అధికారులకు ఆనవాయితీగా మారిందని నిజమైన పేదలకు ఇంటి స్థలాలను కేటాయించే ఆలోచన ఏమాత్రం కూడా లేకుండా ప్రభుత్వాలు పేదలను అన్యాయం చేస్తున్నారని ఈ సందర్భంలోనే పెత్తందారుల చేతుల్లో చిక్కుకున్న కబ్జాకు గురైన చెరువు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వందలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు ఎండా గాలి వాన అనకుండా ఇంటి స్థలాన్ని కోసం అఖిల భారత రైతు కూడా సంఘం ఆధ్వర్యంలో వందలాదిమంది పేదల ఇంటి స్థలాల యొక్క ఉద్యమం 6 వ రోజుకు చేరుకుందిని పేదలకు ఇంటి స్థలం పంచే క్రమంలో ఎలాంటి దుష్ట శక్తులు అడ్డు వచ్చినా అఖిల భారత రైతు కూలీ సంఘం ఉద్యమాన్ని ఆపేది లేదని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి అయ్యేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంటామని సిపిఐ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు హెచ్చరించారు. ఈ ఉద్యమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు, మండల కార్యదర్శి కరుట్లపల్లి సంజప్ప, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, శివయ్య, రాజేష్, నాగభూషణ, రాజశేఖర్ శెట్టి, భాష, రామాంజనేయులు, మహిళలు నిరుపేదలు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తా ఉన్నారు

రైతులకు పంటలపై శిక్షణ కార్యక్రమం

యాడికి, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

యాడికి గ్రామములోని రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా పంటలపై శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రాముడు మాట్లాడుతూ కంది పంటలో సమగ్ర సస్యరక్షణపై పలు సూచనలు చేశారు. కంది పంటలో ముఖ్యంగా ఆకు చుట్టుపురుగు, మారుకా మచ్చల పురుగు, కాయ ఈగ, కాయ తోలుచు పురుగు ఇబ్బంది కలిగిస్తాయని వాటి నివారణకు పూత దశలో ఉన్నట్లయితే డైమితోయేట్ 300 యం. ఎల్ లీటర్ నీటికి లేదా తయోమితాజామ్ 50 గ్రాములు ఎకరానికి వాడాలని, పిందే ఏర్పడుతున్న దశలో ఉన్నట్లయితే నోవల్యూరాన్ ప్లస్ లాంబ్డా సైహాలోత్రున్ 200 మి లీ ఎకరానికి, గింజ ఏర్పడుతున్న దశలో అయితే క్లోరమ్ట్రిప్రోల్ 60 మిల్లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకొని పంటను కాపాడుకోవాలన్నారు. అలాగే రైతులందరూ కూడా సాగు చేస్తున్న పంటలకు పంట నమోదు మరియు పంటబీమాను తప్పనిసరిగా చేసుకోవాలని తెలియచేశారు . ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారులు రమేష్, రాంబాబు, యతీష , నాగలక్ష్మి, నిజాముద్దీన్, సాగర్, వర్ష మరియు యాడికి, నిట్టూరు రైతులు పాల్గొన్నారు.

ధర్మవరం రెడీమేడ్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో స్వదేశీ అవగాహన కార్యక్రమం

ధర్మవరం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశీ ఉత్పత్తి %-% మన దేశ ఆర్థిక వ్యవస్థకు భరోసా, మన ఊరు %-% మన దుకాణం అనే నినాదాలతో స్వదేశీ అవగాహనను ప్రజల్లో పెంపొందించే కార్యక్రమాన్ని ధర్మవరం రెడీమేడ్ వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు దేశాన్ని ఆర్థికంగా బలపడించే దిశగా తీసుకెళ్తుందని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులను వాడటం అంటే మన దేశంలో తయారయ్యే వస-్తువులను ఆదరించడం, స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడం, దేశీయ వ్యాపారాలకు కొత్త ఊపిరి ఇవ్వడమేనని తెలిపారు. మనం స్వదేశీ వస్తువులు వినియోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని ఆయన వివరించారు. విదేశీ వస్తువుల కంటే మన దేశంలో తయారైన ఉ త్పత్తులను వాడడం ద్వారా మన దేశంలోనే డబ్బు తిరుగుతుందని, అదే నిజమైన దేశభక్తి అని ఆయన పేర్కొన్నారు. ఇక మన ఊరు %-% మన దుకాణం అనే ఆలోచన మన ఊరు, మన ప్రాంతం ఆర్థికంగా ఎదగడానికి కీలకమని హరీష్ బాబు అన్నారు. పెద్ద మాల్స్ లేదా కార్పొరేట్ వ్యాపారాల కన్నా మన ఊరిలో ఉన్న చిన్న వ్యాపారులను, దుకాణదారులను, కూలీలను, హస్తకళాకారులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన వివరించారు. మన ఊరిలోని దుకాణంలో కొనుగోలు చేస్తే ఆ లాభం మన ఊరికి తిరిగి వస్తుందని, అదే నిజమైన గ్రామీణాభివృద్ధి అని ఆయన చెప్పారు. ఇది కేవలం ఒక కొనుగోలు నిర్ణయం కాదు, ఇది 'ఆత్మనిర్భర్ భారత్' సెల్ఫ్ రిలియెంట్ ఇండియా దిశగా ప్రతి భారతీయుడు వేయగలిగిన ఒక బలమైన అడుగని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం రెడీమేడ్ వ్యాపార సంఘం ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల హరీష్ బాబు అభినందనలు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా మీరు దేశానికి సేవ చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన వోకల్ ఫర్ లోకల్ ఆలోచనకు ఇది మంచి ప్రతిస్పందన అని తెలిపారు. ప్రతి భారతీయుడు మేడిన్ ఇండియా అని ముద్రపడ్డ ఉ త్పత్తులను వాడాలని, మన ఊరి వ్యాపారులను ప్రోత్సహించాలని, అప్పుడు మాత్రమే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజలు, వ్యాపారులు, యువత, మహిళలు ఈ ఆలోచనకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రెడీమేడ్ వ్యాపార సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, వ్యాపారులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టపాసుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

యాడికి, అక్టోబర్ 9(అనంత ప్రభ)

టపాసుల దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి సూచించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, సిఐ ఈరన్న, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, టపాసుల విక్రయ దారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాబోవు దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా సరైన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ టపాసులు విక్రయించాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలు మేరకు అనుమతులు పొందిన వారు కేటాయించిన ప్రదేశాలలోనే టపాసుల విక్రయాలు చేయాలన్నారు, దుకాణ కేంద్రాలలో ఇసుక, నీరు, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలని లైసెన్సులు కలిగిన దుకాణదారులు మాత్రమే బాణాసంచా విక్రయాలు చేయాలన్నారు, నిబంధనలను పాటించకుండా బాణాసంచా విక్రయాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ క్రిష్టప్ప, వీఆర్వో మధు టపాసుల విక్రయదారులు జోగిరెడ్డి,ధనపతి, ఖాజా, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

మానసిక ఒత్తిడి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఆత్మకూరు, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు పట్టణంలోని కేజీబీవీ స్కూల్ లో, ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున కేజీబీవీ నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన, మానసిక, శారీరక ఆరోగ్యం వంటి అంశాల పై అవగాహన కల్పించారు . కెరిర్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్ డి. యాస్మిన్ తాజ్, ప్రహల్లాద్. సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ టి.లీమారోజ్ మాట్లాడుతూ పరీక్షల్లో ఒత్తిడి ని ఎలా ఎదుర్కోవాలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని గురువారం పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

అనంతపురం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

శిథిలావస్థకు చేరుకోవడంతో సదరు భవనంలో ఎలాంటి కార్యకలాపాలు జరుగకుండా గత కొన్నేళ్ల నుండీ నిలిపివేశారు. విలువైన ఆ ప్రాంతంలో సదరు పాత భవనాలను తొలగించి ఆ స్థలంలో నూతన భవనాలను నిర్మిస్తే జిల్లా పోలీసుశాఖకు ఉపయోగంగా ఉంటుందని భావించిన జిల్లా ఎస్పీ

అనంతరం టూటౌన్ పోలీసుస్టేషన్ వెనుక ఉన్న సిబ్బంది క్వార్టర్స్ మరియు ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించారు.

జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు శ్రీకాంత్ , వెంకటేష్ నాయక్ , ఆర్ ఐ మధు, ఎస్సై రాంబాబు, తదితరులు ఉన్నారు

సీజేపైపై దాడి అమానుషం

అనంతపురం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుష-మని, ఈ దాడి రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ అన్నారు. ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై మతోన్మాదుల దాడికి నిరసనగా బుధవారం స్థానిక గణేనాయక్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. సనాతన ధర్మానికి అవమానం జరిగిందంటూ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగా చెప్పు విసరడం దేశంలో నెలకొన్న అస్థిరతకు అద్దం పడుతోందని మండిపడ్డారు. మోదీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటికే ధ్వంసం చేస్తూ వస్తున్నారని విమర్శించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సులో సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, నాయకులు బాలరంగయ్య, నాగేంద్రకుమార్, రామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సావిత్రి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, పరమేష్, ఆర్‌వీనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు కౌన్సెలింగ్

అనంతపురం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్%-%4కు పదోన్నతి కల్పిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను జిల్లా పంచాయతీ కార్యాలయంలో బుధవారం చేపట్టి పంచాయతీ కార్యదర్శుల నుంచి ఆప్షన్లను తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉ మ్మడి జిల్లాలో 154 మంది గ్రేడ్%-%5 పంచాయతీ కార్యదర్శులు ఉండగా, వీరందరికీ గ్రేడ్%-%4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా పంచాయతీ అదికారి సమత, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేత చిత్తూరు

అనంతపురం, అక్టోబర్ 9 (అనంత ప్రభ)

జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అనంతపురంలోని ఆర్డీటీ క్రీడా మైదానం వేదికగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీల విజేతగా చిత్తూరు జట్టు నిలిచింది. బుధవారం తూర్పుగోదావరి, చిత్తూరు జిల్లా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, జిల్లా అధ్యక్షుడు కె.రవితేజా, కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.